www.prajasakti.com


ప్రజాశక్తి

శనివారం 3 మే 2025 5

ఏలూరు



చినవెంకన్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సుధాకర్‌రావు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ప్రసిద్ధ క్షేత్రం ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి (చినవెంకన్న) వైశాఖమాస తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను దేవాలయ ఛైర్మన్ ఎస్.వి.సుధాకర్‌రావు, నివృతరావు శుక్రవారం ఆవిష్కరించారు. స్థానికంగా ఛైర్మన్ అతిథిగృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాబూరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నటరాజు పాల్గొన్నారు. ఈ నెల ఏడో తేదీ నుండి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా కళ్యాణోత్సవాలు జరుగుతాయని తెలిపారు.



ఉంగుటూరు మండలం తిమ్మయ్యపాలెంలో రైతు వద్ద ఉండిపోయిన ధాన్యం

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం యూ టర్న్..!

టార్గెట్ పూర్తయ్యిందని చేతులెత్తేసిన పౌర సరఫరాల శాఖ

ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ఖరీఫ్‌లో ముందుకు

రబీలో మాత్రం 60 శాతం ధాన్యం మాత్రమే టార్గెట్

సంచులు ఇవ్వకపోవడం, ట్రక్ షీట్ కొట్టకపోవడంతో రైతుల అవస్థలు

లారీల్లోకి ఎక్కించిన ధాన్యం సైతం నిలిచిపోయిన పరిస్థితి

ఉంగుటూరు మండలంతోపాటు పలుచోట్ల రోడ్డెక్కుతున్న రైతులు

జెసి ధాత్రిరెడ్డిని తప్పుదోవ పట్టిస్తున్న సివిల్ సప్లయిస్ అధికారులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం యూ టర్న్ తీసుకుంది. రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామంటూ ఖరీఫ్‌లో ముందుకు సాగిన ప్రభుత్వం, రబీలో మాత్రం అందుకు విరుద్ధంగా 60 శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తామని భీష్మించుకుని కూర్చుంది. టార్గెట్లు పూర్తయిపోయాయంటూ పలు రైతుసేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు రోడ్డెక్కి ఆందోళనలకు దిగుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులూ ఉండవని చెప్పిన కూటమి సర్కార్ అరకొరగా ధాన్యం కొనుగోలు చేపట్టడంపై అధికార పార్టీకి చెందిన టిడిపి, జనసేన నాయకులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కుతున్నారు. ఏలూరు జిల్లాలో ధాన్యం ఎక్కువగా పండే ఉంగుటూరు, నిడమర్రు మండలాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మిగిలిన మండలాల్లోనూ ధాన్యం కొనుగోలులో తీవ్ర ఆటంకాలు కనిపిస్తున్నాయి. ఖరీఫ్‌లో ఏలూరు జిల్లావ్యాప్తంగా దాదాపు 80 వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. 3.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా 2.20 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం కొనుగోలు చేసేందుకు పౌరసరఫరాలశాఖ ప్రణాళికలు రూపొందించింది. అధికారులు ఇచ్చిన టార్గెట్ చాలా రైతుసేవా కేంద్రాల్లో పూర్తవ్వడంతో ధాన్యం కొనుగోలును నిలిపివేశారు. నిడమర్రు మండలం ఆడవికొలనులో ఇప్పటికే లోడ్ చేసిన ధాన్యం సైతం నిలిపివేసిన పరిస్థితి ఉంది. పెదనిండ్రకొలను గ్రామంలోనూ ఇదే పరిస్థితి. ఉంగుటూరు మండలం కాగుపాడు వంటి అనేక గ్రామాల్లో సంచుల్లో పట్టేసిన ధాన్యం సైతం కల్లాల్లోనే ఉండిపోయింది. రాత్రిపూట వర్షం కురుస్తుండటంతో ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతుల అవస్థలు వర్ణనాతీతం.

ఉంగుటూరు మండలంలో లక్షా పది వేల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా, 73 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. కాగుపాడు, దొంతవరం, కాకర్లమూడి, వియాపురం, తల్లాపురం వంటి గ్రామాల్లో ఇంకా మాసూళ్లు చేయాల్సిన పంట సైతం ఉంది. మిగిలిన మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మిగిలిన ధాన్యం రైతులు ఎక్కడ అమ్ముకోవాలో ప్రభుత్వం చెప్పాల్సి ఉంది. వ్యాపారుల వద్దకు వెళ్తే 75 కిలోల బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే రూ.వంద, రూ.150 తగ్గించి అడుగుతున్నారు. దీంతో రైతులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆది నుంచి జిల్లాలోని పౌర సరఫరాల శాఖాధికారులు సరిగా వ్యవహరించలేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డిని సైతం పౌర సరఫరాల శాఖాధికారులు తప్పుదోవ పట్టించారనే చర్చ అధికార వర్గాల్లో సాగుతోంది. దిగుబడి అంచనాలు తక్కువగా చూపించారంటూ వ్యవసాయ శాఖను బూచిగా చూపించే ప్రయత్నం పౌరసరఫరాల శాఖాధికారులు చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

మరో వారంలో 'పశ్చిమ'లోనూ అలజడి తప్పదు

పశ్చిమగోదావరి జిల్లాలో తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా ఆరు లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలుకు మాత్రమే టార్గెట్ ఇచ్చారు. ఇప్పటి వరకూ 4.13 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ కొనుగోలు జరిగింది. కొన్ని రైతుసేవా కేంద్రాల్లో టార్గెట్ పూర్తయిపోగా, పక్కనే ఉన్న రైతుసేవా కేంద్రాల్లో కొనుగోళ్లు చేస్తున్నారు. మరో వారం రోజుల్లో పశ్చిమలోనూ ధాన్యం టార్గెట్ పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత ధాన్యం కొనుగోలు నిలిపివేస్తే ఆ జిల్లాలోనూ రైతులు రోడ్డెక్కే పరిస్థితి రానుందని స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటి వరకూ 48 గంటల్లోనే ధాన్యం సొమ్ము జమవుతుండటంతో ప్రభుత్వంపై రైతుల్లో మంచి అభిప్రాయం నెలకొంది. ధాన్యం కొనుగోలు నిలిపివేస్తే మాత్రం ప్రభుత్వం రైతుల నుంచి తీవ్ర ఆగ్రహం చవిచూడక తప్పదని చెప్పొచ్చు.

టార్గెట్ అయిపోయిందని ధాన్యం కొనటంలేదంటున్నారు

బుఖ్యా రామకృష్ణ, కౌలురైతు, కాగుపాడు

నాలుగెకరాల్లో వరిసాగు చేశాను. మాసూలు చేసి 15 రోజులైంది. 220 బస్తాల ధాన్యం ఉంది. రైతుసేవా కేంద్రం వద్దకు వెళ్తే టార్గెట్ పూర్తయిపోయిందని, ధాన్యం కొనుగోలు చేయలేమని చెబుతున్నారు. గురువారం రాత్రి ఒంటిగంటకు వర్షం కురవడంతో ధాన్యం తడిసిపోతుంటే కాపాడుకోవడానికి నానా ఇబ్బందులు పడ్డాం. ధాన్యం కొనుగోలు చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం.

సగం ధాన్యం కల్లాల్లోనే ఉన్నాయి

వీరమళ్ల జగన్నాథం, కౌలురైతు, కాగుపాడు

18 ఎకరాల్లో వరిసాగు చేశాను. సగం ధాన్యం విక్రయించాను. ఇంకా సగం ధాన్యం కల్లాల్లోనే ఉండిపోయింది. వర్షానికి తడిసిపోయే పరిస్థితి నెలకొంది. లారీలు రావడం లేదు. టార్గెట్ పూర్తయిందని కొనుగోలు చేయడం నిలిపివేశారు. ధాన్యం ఎవరికి అమ్ముకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది.



జీలుగుమిల్లిలో...



వేలేరుపాడులో...

గిరిజన ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, జిఒ నెం.3 పునరుద్ధరించాలని

మన్యం బంద్ విజయవంతం



బుట్టాయగూడెంలో మూతపడిన దుకాణాలు

మూతపడిన వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు

ప్రధాన కూడళ్లలో సంఘాల ఆధ్వర్యాన ఆందోళన

మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా పాల్గొన్న సిపిఎం


గిరిజన ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, జిఒ నెం.3ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యాన చేపట్టిన మన్యం బంద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో సంపూర్ణంగా జరిగింది. నేతలు ముందుగానే విస్తృత ప్రచారం చేయడంతో వ్యాపారస్తులు స్వచ్ఛందంగానే దుకాణాలు మూసివేసి బంద్ పాటించారు. ఉదయం నుంచి నిర్వాహకులు ప్రదర్శనగా తిరుగుతూ ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు మూసివేయించారు. అనంతరం ప్రధాన కూడళ్లలో బైఠాయించి ఆందోళన చేపట్టారు.

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మెగా డిఎస్‌సిలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగినందున, గిరిజన ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, జిఒ నెం.3కు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన శుక్రవారం చేపట్టిన మన్యం బంద్ బుట్టాయగూడెంలో విజయవంతమైంది. ఈ బంద్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో చేపట్టిన ఆందోళననుద్దేశించి ఎ.రవి మాట్లాడుతూ జిఒ నెం.3 రద్దు కావడంతో గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సిలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంత ఉద్యోగులను స్థానిక గిరిజనులకు ఇచ్చేలా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. గిరిజన ప్రాంత ఉద్యోగాలన్నీ స్థానిక గిరిజనులకు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఈ మన్యం బంద్‌కు ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకు చెందేలా చట్టం తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యాపార దుకాణాలు మూతపడ్డాయి. కార్యక్రమాల్లో నేతలు పోలోజు నాగేశ్వరరావు, కారం ముత్యాలరావు, భీమరాజు, చంద్రు బుల్లమ్మ, అనూష, తాటి అన్నపూర్ణ, తాటి రాంబాబు, శ్రీను, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, జిఒ నెం.3కు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యాన తలపెట్టిన బంద్ మండలంలో సంపూర్ణంగా సాగింది. బంద్‌కు పలు ప్రజాసంఘాలతోపాటు వైసిపి మద్దతు ప్రకటించింది. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూతపడ్డాయి. వ్యాపార, వాణిజ్య దుకాణాలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.రామకృష్ణ మాట్లాడారు. జిఒ నెం.3 రద్దు కావడంతో గిరిజన ప్రాంతంలోని నిరుద్యోగ గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే జిఒ నెం.3ను పునరుద్ధరించి, చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇటీవల విడుదలైన మెగా డిఎస్‌సిలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా 1034 పోస్టులు కేటాయించగా గిరిజన ప్రాంతానికి 32 పోస్టులే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే గిరిజన ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు, మండల నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, గుడెల్లి వెంకట్రావు, చిట్టిబొమ్మ కొండలరావు, కారం నాగ దుర్గ, కారం మల్లుదొర, తెల్లం శంకురుడు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించి ఆదివాసీ యువతకు న్యాయం చేయాలని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన్యం బంద్‌లో భాగంగా ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏటిగట్టు సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కారం భాస్కర్ మాట్లాడుతూ చంద్రబాబు పాడేరు ఎన్నికల సభలో జిఒ నెం.3కు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. జిఒ నెం.3ను సుప్రీంకోర్టు రద్దు చేసి ఐదు సంవత్సరాలవుతున్నా నాడు వైసిపి, నేడు కూటమి ప్రభుత్వాలు సరిగా స్పందించకపోవడం, పునరుద్ధరణకు చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బొరగం భూచంద్రరావు మాట్లాడుతూ ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.చలపతి, జి.పాండవులు, కె.పోసిరత్నం, ఎస్.సాయికృష్ణ, డి.లక్ష్మి, టి.లక్ష్మి, జి.కృష్ణ, కె.బాలరాజు, జయలక్ష్మి, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెంలో నినదిస్తున్న నేతలు, కార్యకర్తలు, గిరిజనులు



కుక్కునూరులో నిర్మానుష్యంగా ఉన్న మెయిన్ రోడ్డు




పోలవరంలో మానవహారం

వేలేరుపాడు: ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, జిఒ నెం.3ను పునరుద్ధరించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యాన చేపట్టిన ఏజెన్సీ బంద్ మండలంలో విజయవంతమైంది. మండలంలోని దుకాణాలన్నీ మూతపడ్డాయి. తొలుత బంద్ నిర్వాహకులు వేలేరుపాడు నుండి భూదేవిపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్, ఎఎస్‌పి మండలాధ్యక్షులు ఊకె ముత్యాలరావు మాట్లాడారు. ఏప్రిల్ 20న చంద్రబాబు తన పుట్టినరోజు సందర్భంగా మెగా డిఎస్‌సి ప్రకటించి ఆదివాసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. పాడేరు సభలో జిఒ నెం.3కి ప్రత్యామ్నాయంగా ఏజెన్సీలో వంద శాతం ఉద్యోగాలన్నీ గిరిజనులకే చెందేలా చట్టం తీసుకొస్తానని మొండిచెయ్యి చూపారన్నారు. 94 శాతం నివాసం ఉంటున్న ఎస్‌టిలకు కేవలం ఆరు శాతం, ఆరు శాతం నివాసం ఉంటున్న గిరిజనేతరులకు 94 శాతం పోస్టులు కేటాయించడం అత్యంత దారుణమన్నారు. సత్వరమే ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఆదివాసులందరినీ ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కారం వెంకట్రావు, కరటం ప్రకాష్, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు పిట్టా వీరయ్య, బంధం అర్జున్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు సోడే సీతారామయ్య, నాగేంద్రబాబు, నాగు, పండు, కంగాల గంగరాజు, మధు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు రూరల్: జిఒ నెం.3కు వెంటనే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి గిరిజన ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన శుక్రవారం చేపట్టిన మన్యం బంద్ మండలంలో విజయవంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, దుకాణాలు, బ్యాంకులు, పెట్రోలు బంకులు మూతపడ్డాయి. బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ బంద్‌ను ఉద్దేశించి గిరిజన సంఘం మండల కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు మాట్లాడుతూ గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న జిఒ నెం.3ని రద్దు చేయడంతో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు రాక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గిరిజన స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజనులందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్ల లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి

ఎపి రైతుసంఘం ఆధ్వర్యాన రైతుల ధర్నాలు



ధర్నా చేస్తున్న రైతులు, కౌలు రైతులు. రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ధాన్యం కొనుగోలు లక్ష్యాలు పెంచాలని, రైతులకు గోనె సంచులు ఇవ్వాలని కోరుతూ ఎపి రైతుసంఘం ఆధ్వర్యాన మండలంలోని కైకరం వంతెన వద్ద రైతులు, కౌలు రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ధాన్యం కొనుగోలు టార్గెట్ల పేరుతో అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. టార్గెట్ పూర్తయ్యిందని రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని, రవాణా సౌకర్యం కల్పించడం లేదని చెప్పారు. మాసూలు చేసిన ధాన్యం ఆరుదలకు రావడంతో ఏం చేయాలో అర్థం కాక కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని చెప్పారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం కుదించడం వల్ల చివరి దశలో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసూత్రం కన్నారావు, నక్కా వెంకట్రావు, కె.రామారావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్: ధాన్యం కొనుగోలు లక్ష్యం (టార్గెట్) పేరుతో ధాన్యం కొనుగోలు నిలిపివేయడాన్ని నిరసిస్తూ ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో ఏలూరు వెంకటాపురం రైతుసేవా కేంద్రం వద్ద రైతులు, కౌలు రైతులు శుక్రవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ట్రాక్టర్లు, లారీల్లోకి లోడ్ చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపాలని నినదించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లక్ష్యం వెంటనే పెంచి రైతులున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు టార్గెట్ పూర్తయ్యిందని కొనుగోలు నిలిపివేయడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం మారుతుండటంతో ఏం చేయాలో తెలియక దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నారని అన్నారు. టార్గెట్స్ పెంచకపోవడం, గోనెసంచులు ఇవ్వకపోవడం, రవాణా ఏర్పాటు చేయకపోవడం వంటి చర్యల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని చెప్పారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని చెప్పి ఈ విధంగా సమస్యలు సృష్టించడం తగదన్నారు. వాహనాలకు ఎక్కించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులు తరలించాలని, కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతలు ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు బైరెడ్డి లక్ష్మణరావు, తిరుమలశెట్టి లీలా మాధవ రాము, అకిరి నాగరాజు, తోట సత్యనారాయణ, తిరుమలశెట్టి జగదీశ్వరరావు, నిమ్మల వాసు, చిన్ని కృష్ణ, సూరంగుల వెంకటేశ్వరరావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

నీట్ యుజి పరీక్షకు 5 పరీక్షా కేంద్రాలు

డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ

ఏలూరు అర్బన్: వైద్య విద్యలో ప్రవేశానికి ప్రతి ఏడాది ఆన్‌లైన్‌లో నిర్వహించే నీట్ యుజి పరీక్షను ఈ ఏడాది పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తున్నారని, ఈ నెల నాలుగో తేదీ ఆదివారం నిర్వహించనున్న ఈ పరీక్షకు జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ, నీట్ సిటీ కో-ఆర్డినేటర్ భూర్ సింగ్ మీనా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గోపన్నపాలెంలోని కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏలూరులోని సుబ్బమ్మ దేవిమున్సిపల్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా మున్సిపల్ బాలికా ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్ష ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఒక ఫొటో, ఐడెంటిటీ కార్డు, రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్‌లు, ఒక పోస్ట్ కార్డు సైజ్ కలర్ ఫొటోగ్రాఫ్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని, ఇవి కాకుండా ఏ విధమైన కాగితాలు ఉండకూడదని తెలిపారు. విద్యార్థులు భోజనం చేసి పరీక్షకు హాజరు కావాలని, టిఫిన్ బాక్సులు, తినుబండారాలు అనుమతించరని, 1:30 గంటల తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని, విద్యార్థులు పెన్, పెన్సిల్, షార్పనర్, ఎరేసర్‌లను తీసుకురాకూడదని, పరీక్ష కేంద్రంలోనే పెన్ ఇస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి వచ్చేటప్పుడు ఏ విధమైన బంగారు ఆభరణాలు, వెండి మొలతాళ్లు, తాయెత్తులు ధరించి రాకూడదని, ఏ విధమైన చేతి గడియారాలు, ఎలక్ట్రోనిక్ గాడ్జెట్‌లు తీసుకురాకూడదని, విద్యార్థులు పారదర్శకమైన నీటి బాటిల్ తమ వెంట తెచ్చుకోవచ్చని తెలిపారు.

కోత బారిన కాలువ గట్టు

ప్రజాశక్తి - ఉంగుటూరు

బాదంపూడిలో ఏలూరు కాలువ గట్టు కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. స్థానిక వెలమపేటకు చెందిన ప్రజలు కాలువ రేవును వినియోగించుకుంటున్నారు. రేవు పక్కనే సగం వరకూ నిర్మించిన సిమెంటు రిటైనింగ్ వాల్ ఉంది. ఆ గోడను పూర్తిగా గట్టు వెంబడి నిర్మించకపోవడంతో గోదావరి కాలువ నీటి ప్రవాహంతో పాటు వర్షాలకు గట్టు కోతకు గురైవుతోంది. ఈ గట్టు మీదుగా రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు అదుపుతప్పి కాలువలో పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఇరిగేషన్, పంచాయతీ అధికారులు స్పందించి రిటైనింగ్ వాల్ నిర్మించి కోతకు గురైన ప్రాంతంలో గ్రావెల్‌తో పూడ్చించాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ దృష్టికి తీసుకెళ్లి గోడ నిర్మాణానికి కృషి చేస్తానని స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ఛైర్మన్ వంకిన వెంకటేశ్వరరావు వెల్లడించారు.



బాదంపూడి వద్ద కోతకు గురైన కాలువ గట్టు

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఎపి వ్యకాస జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వంకవారిగూడెం, దాట్లవారిగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వ్యకాస నేతలు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే రెండు నెలలు కావొస్తున్నా పని చేసిన కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వలేదన్నారు. మరోపక్క ఉపాధి కూలీలకు చట్టప్రకారం 15 రోజులకు ఒకసారి వేతనం, పేస్లిప్ ఇవ్వాలని చట్టంలో ఉన్నా దానిని అమలు చేయడం లేదన్నారు. కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు టెంట్, మంచినీరు, మజ్జిగ వంటివి కల్పించడం లేదని విమర్శించారు. ఏడేళ్ల క్రితం ఇచ్చిన పనిముట్లతోనే నేటికీ పని చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కూలీలకు ఇవ్వాల్సిన రవాణా ఛార్జీలు సైతం నేటికీ అందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పేదలకు, వ్యవసాయ కూలీలకు, ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాది పని చేస్తున్న ప్రతి కుటుంబానికీ రెండొందల రోజులు పని దినాలు, రూ.600 కనీస వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు కారం నాగ దుర్గ పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న వ్యకాస జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ

ఆరుగురికి ఉద్యోగోన్నతులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో అర్హత కలిగిన ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తర్వులు అందించారు. ముగ్గురు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లు ఉద్యోగోన్నతి పొందారు. జెడ్‌పి చైర్‌పర్సన్‌గా పద్మశ్రీ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు 24 మంది ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఉద్యోగోన్నతి పొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రజలకు అత్యంత నిబద్ధతతో, ధర్మబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గౌరవంగా చేపట్టడం ద్వారా ప్రజా సంక్షేమాన్ని పెంపొందించగలిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో వారు తమ విశేషమైన పాత్రను పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అన్ని విధాలుగా శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా మేడే వేడుక

ప్రజాశక్తి - నిడమర్రు

సిఐటియు, సిపిఎం కమిటీల ఆధ్వర్యంలో నిడమర్రు, భువనపల్లి, పెదనిండ్రకొలను, అడవికొలను, చానమిల్లి గ్రామాల్లో మేడే జెండా ఆవిష్కరించారు. పలు సభల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడుతూ కార్మిక హక్కులను నష్టం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేవరకు అందరూ వ్యతిరేకించాలని, కార్మిక హక్కులు రక్షించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కోనా శ్రీనివాసరావు, గవర సత్యనారాయణ, మోహన, హరికుమారి, లలిత, గోక సూరిబాబు, చిన్ని, చిమిలి రాంబాబు, అంగూరి లక్ష్మీనారాయణ, కానూరు శ్రీను, సంకు నాగ శ్రీను కంచ వరప్రసాద్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని ఉప్పాకపాడు అంగన్వాడీ సెంటర్‌లో కిశోర బాలికలకు ఆరోగ్యం, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు మహిళా పోలీసు సంధి సుసున్న, అంగన్వాడీ కార్యకర్త సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బాల్యవివాహాల నిరోధక కమిటీ సభ్యులు అల్లు బాలికలకు ఇంటర్ విద్యవరకు తప్పనిసరిగా చదవాలని, 21 ఏళ్ల లోపు బాల్య వివాహాలు చేయరాదని సూచించారు. మహిళా పోలీసు మాట్లాడుతూ బాలికలకు ఎవరి నుంచైనా ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వెల్ఫేర్ అసిస్టెంట్ యాన్సీ బాలికలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు నిర్మల మణి, ఆయా భవాని, కిశోర్ బాలలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : బయ్యన్నగూడెం సచివాలయం-2లో ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ సంయుక్తంగా కిశోర బాలికలకు వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చేసుకుంటే వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో వివాహం చేసుకుంటే స్త్రీకి శిశువును కనేందుకు తగిన విధంగా గర్భశయం ఉండదని, తల్లి శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బ తింటుందని, భార్యభర్తల మధ్య సరైన అవగాహన లోపించి సంసారంలో ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయని చెప్పారు. మాతా, శిశు మరణాలు సంభవిస్తాయని, ఎదుగుదల లేని, బరువు తక్కువ పిల్లలు పుట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొనే సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీస్, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో 'కిశోర వికాస్'

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరులోని 35వ డివిజన్‌లో గానుగులపేట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర వికాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ పీడీ శారద హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రోగ్రామ్ ముఖ్య వివరాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల రెండో తేదీ నుంచి జూన్ పదో తేదీ వరకు నిర్వహిస్తామని పి.శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఒ సూర్య చక్రవేణి, ఇఒ మల్లిక, సూపర్‌వైజర్ ఎం.దేవిమౌనిక, మంగ, మహిళా సంరక్షణ కార్యదర్శి, స్కూల్ హెచ్‌ఎం, ఎఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

కృష్ణకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన ఉపాధ్యాయుడు గుగ్గులోతు కృష్ణను ఏలూరులోని గిరిజన లంబాడా భవనంలో ఎస్‌టి బంజారా లంబాడి సుగాలి సంక్షేమ సంఘం జిల్లా శాఖ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు భూక్యా నాగేశ్వరరావునాయక్ మాట్లాడుతూ గిరిజన లంబాడా కుటుంబంలో మారుమూల గ్రామం కృష్ణాపురంలో నిరక్షరాస్య కుటుంబంలో జన్మించిన గుగ్గులోతు కృష్ణ ఉపాధ్యాయునిగా విద్యారంగంలో, అటు సామాజిక రంగంలో ఆధ్యాత్మిక మార్గంలో కూడా స్వచ్ఛందంగా గత 28 ఏళ్లుగా చేస్తున్న సేవలను, కృషిని అభినందించారు. ఇటీవల కాలంలో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక పురస్కారాలను ఇవ్వడం ద్వారా ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపు లభించిందని, ఆయనకు మరిన్ని కేంద్ర ప్రభుత్వ పురస్కారాలు రావాలని గిరిజన లంబాడి సమాజం కోరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావతు కిమ్యానాయక్, ధారావతు రాజబాబు నాయక్, నామవరం గ్రామ సర్పంచి జరబలా వెంకటేశ్వరరావునాయక్, చింతలపూడి ఎంపిపి బాణావతు రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేలేరుపాడు

మండలంలోని ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు తమ తోటి సభ్యుడికి సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మద్దిగట్ల గ్రామానికి చెందిన కంగాల సత్తిబాబు ఇల్లు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. శుక్రవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో యూనియన్ తరపున రూ.ఐదు వేల నగదును సత్తిబాబుకు అందించారు. సాయం అందించిన యూనియన్ సభ్యులకు సత్తిబాబు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కురిమెళ్ల శ్రీను, రెడ్లం నాయుడు, నల్లసిరి సూరిబాబు, కమ్మసిచ్చు రమేష్, బీరం అంజి, బల్లా మల్లేశ్వరరావు, మజ్జి శ్రీను, ఎస్‌కె.పాషా, కమ్మసిచ్చు సీతయ్య, తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని మీర్జాపురం గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పిన్నిబోయిన రామకృష్ణ (36) విద్యుదాఘాతంతో గురువారం రాత్రి మృతి చెందాడు. కొత్తగా వేస్తున్న విద్యుత్ స్తంభాలకు పక్కనే ఉన్న స్తంభాలా వైర్లు ఆనుకుని ఉండడంతో విద్యుత్ ప్రవాహం కావడంతో రామకృష్ణ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడు రాడ్ బెండింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రామకృష్ణ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే రామకృష్ణ మతికి కారణంగా స్థానిక ప్రజలు తెలిపారు. ఇందుకు కారకులైన విద్యుత్ అధికారులను తక్షణమే కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు.

నాటుసారా స్థావరాలపై దాడి

ప్రజాశక్తి - చింతలపూడి

నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు చింతలపూడి సిఐ పి.అశోక్ తెలిపారు. మండలంలోని రేచర్ల గ్రామంలో విఆర్‌ఒ, విఆర్‌ఎ సమక్షంలో చేసిన దాడుల్లో భానవతు జానకి అనే మహిళ వద్ద ఐదు లీటర్ల నాటుసారా, సారా తయారీకి ఉపయోగించే బెల్లం, యూరియాను స్వాధీనం చేసుకుని 20 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి మహిళపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చింతలపూడి పట్టణము సుప్రీంపేట ఏరియాలో కోటమత్తి మారెమ్మ వద్ద పది లీటర్లు నాటు సారా, రేచర్ల గ్రామంలో కోటా నాగకుమారి వద్ద ఐదు లీటర్లు, అలగాని సుబ్బలక్ష్మి ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో చింతలపూడి ఎక్సైజ్ ఎస్‌ఐలు ఆర్‌విఎల్.నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దుకాణాల్లో పనిచేసే పనివారు, స్వచ్ఛంద సంస్థల వారు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. దుకాణాల్లో పనిచేసే పనివార్లకు, స్వచ్ఛంద సంస్థలకు కార్మిక చట్టాలపై జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవనంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో, సంస్థల్లో, కర్మాగారాల్లో బాలలతో పని చేయించరాదన్నారు. నేటి సమాజంలో అక్కడక్కడ బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతుందని, ఇది చాలా దురదృష్టకర సంఘటన అని సమాజం సమిష్టిగా నిరోధించాలని సూచించారు. దుకాణాలలో కాని, సంస్థల్లో గాని పనిచేసే కార్మికులకు పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా వేతనాలు చెల్లించాలని, అలాగే పనివార్లకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి కార్మికుడూ తమ వివరాలను ఈ-శ్రాం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, తద్వారా సంక్షేమ పథకాలను పొందటం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ లేబరు అధికారి గోపాలకృష్ణ, రమణ, న్యాయవాది పి.రత్నరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.రత్నప్రసాద్

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి



మాట్లాడుతున్న గోవిందరావు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే కొన్ని రకాల అంటువ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. వడ్డెరగూడెం ఆముదల అప్పలస్వామి పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ వేసవికాలంలో అధిక వేడి వల్ల ప్రజలు వడదెబ్బ, జ్వరాలతో బాధపడే అవకాశం ఉందన్నారు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండాలన్నారు. ఎండలో ఎక్కువ సమయం పనిచేయకూడదన్నారు. కాటన్ దుస్తులు ధరించాలని, కొబ్బరి బొండాల నీరు, గ్లూకోజ్ వాటర్, మజ్జిగ, నీరు, ఒఆర్‌ఎస్ ద్రావణం తదితర ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే డెంగీ, మలేరియా వంటి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. డెంగీ, మలేరియ దోమ మన గృహాల్లో నిల్వచేసే మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయన్నారు. వారానికి ఒకసారి డ్రైడే ఆచరించాలని సూచించారు. అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్త ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త ఉదయలక్ష్మి, పట్టణ ప్రజలు అంగన్వాడీ పిల్లలు పాల్గొన్నారు.

పిఎం సభకు వెళ్లి వస్తుండగా

రోడ్డు ప్రమాదంలో ఉద్యోగి దుర్మరణం

ప్రజాశక్తి - ఉంగుటూరు



నాగరాజు (ఫైల్‌ఫోటో)

అమరాతి రాజధాని పున:నిర్మాణ సభకు వెళ్లి తిరిగి వస్తుండగా ఉంగుటూరు మండలం కైకరం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో డ్వాక్రా హెచ్‌ఆర్ సీసీ దేవళ్లతిమ్మల్ల నాగరాజు (48) దుర్మరణం చెందారు. బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలంలో డిఆర్‌డిఎలో హెచ్‌ఆర్ సీసీగా నాగరాజు ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. కడప జిల్లాకు చెందిన నాగరాజు ఉద్యోగ రీత్యా మలికిపురంలో భార్య పిల్లలతో ఉంటున్నారు. ఈ క్రమంలో అమరావతిలో మోడీ సభకు జనాలను బస్సుల్లో తరలించేందుకు నాగరాజుకు డ్యూటీ వేశారు. ఈ నేపథ్యంలో 35 మందితో బస్సు శుక్రవారం ఉదయం అమరావతి వెళ్లింది. అయితే ట్రాఫిక్ కారణంగా బస్సును పోలీసులు సభవేదిక సమీపంలోకి రానీయకపోవడంతో బస్సు తిరిగి మలికిపురం బయలు దేరింది. ఈ క్రమంలో ఉంగుటూరు మండలం కైకరం వద్ద టీ కోసం బస్సు ఆగింది. మూత్ర విసర్జన కోసం నాగరాజు రోడ్డు దాటుతుండగా తాడేపల్లిగూడెం నుంచి ఏలూరు వైపు వెళ్తున్న కోళ్ల లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై అపస్మాక స్థితిలోకి వెళ్లిన నాగరాజును హైవే అంబులెన్సులో ఆశ్రం ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే నాగరాజు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చేబ్రోలు ఎస్‌ఐ సూర్య భగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతికి ఉంగుటూరు వెలుగు ఎపిఎం ప్రభావతి సంతాపం వ్యక్తం చేశారు.

5 నుంచి ఆధార్ మొబైల్ క్యాంపులు

ప్రజాశక్తి - భీమడోలు

మండల పరిధిలో ఈ నెల ఐదో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఆధార్ నమోదు, నవీకరణ కార్యక్రమాల కోసం ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా గుండుగొలను సచివాలయం-1 యూనిట్ ఆధ్వర్యంలో ఐదు, ఆరో తేదీల్లో ఆగడాలలంక సచివాలయం వద్ద, 7, 8వ తేదీల్లో చెట్టున్నపాడు సచివాలయం వద్ద క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. పూళ్ల సచివాలయం-1 యూనిట్ ఆధ్వర్యంలో 5, 6వ తేదీల్లో పూళ్ల సచివాలయం, 7, 8వ తేదీల్లో కురెళ్ళగూడెం సచివాలయం వద్ద ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. భీమడోలు సచివాలయం-1 యూనిట్ ఆధ్వర్యంలో 5, 6 తేదీల్లో భీమడోలు సచివాలయం, 7, 8వ తేదీల్లో పొలసానిపల్లి సచివాలయం వద్ద నిర్ణీత కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ విషయాలపై బాధ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని, ప్రజలను చైతన్య పరచాలని కోరారు.

చేతి పంపునకు మరమ్మతులు

ముసునూరు : వేసవిలో నీటి ఎద్దడి నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా బిసి కాలనీలో చేతి పంపు బిగించినట్లు ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రమైన ముసునూరు గ్రామంలోని బిసి ఏరియాలో గత కొన్నిరోజుల క్రితం విద్యుత్ సరఫరా ఇబ్బంది సమయంలో తాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడింది. నీటి ఎద్దడి లేకుండా నివారించేందుకు చర్యల్లో భాగంగా చేతి పంపునకు మరమ్మతులు చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళనలో భాగంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన బిజెపి ప్రభుత్వం ఈరోజు రాజ్యాంగానికి తూట్లు పొడిస్తూ ఆదివాసీ బిడ్డల జీవించేటువంటి హక్కు కాలరాస్తూ మావోయిస్టులు అనే నెపంతో విచారణ పేరుతో ఇళ్ల నుంచి తీసుకెళ్లి బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారన్నారు. వెంటనే ఆపరేషన్ కగారును నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నాలుగు బ్యాంకులు విలీనం

ఉంగుటూరు : ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో మే ఒకటో తేదీ నుంచి నాలుగు బ్యాంకులు ఒకటయ్యాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నాలుగు రకాల పేర్లు మీద ఉన్న 57 శాఖలు ఇక నుంచి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పేరుతో నడుస్తాయి. స్టేట్ బ్యాంకు ఆధీనంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంక్ ద్వారా ఆంధ్ర ప్రగతి బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ నుంచి సప్తగిరి గ్రామీణ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ నాలుగు వేర్వేరు పేర్లతో శాఖలు ఉండేవి. గ్రామీణ ప్రాంతాల్లోని సన్న, చిన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణాలు అందించేందుకు 1976లో ఈ బ్యాంకులు ఏర్పడ్డాయి. వీటి నిర్వహణలో ఆర్‌బిఐకు 50 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 35 శాతం, ప్రాయోజిత బ్యాంకుకు 15 శాతం బాధ్యత ఉంటుంది. ఒకప్పుడు దేశంలో 196 రకాల పేర్లతో ఉన్న బ్యాంకులను ఏకీకరణ ప్రక్రియతో 28కి కుదించారు. పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి గ్రామీణ బ్యాంక్ శాఖలు 16 ఉండగా ఏలూరు జిల్లాలో మిగిలిన మూడు గ్రామీణ బ్యాంక్ శాఖలు 41 వరకూ విస్తరించాయి. ఇప్పుడు నాలుగు వేర్వేరు గ్రామీణ బ్యాంకులు కలిపి యూనియన్ బ్యాంక్ ప్రాయోజిత బ్యాంకుగా ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా అవతరించింది.

నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలి

నూజివీడు టౌన్ : న్యూజెన్ సీడ్స్ కంపెనీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయిన కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు చలసాని వెంకట రామారావు డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలోని అమర్ భవన్‌లో శుక్రవారం బోర్వంచ గ్రామ కౌలు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు దిగుబడి వచ్చిన పంటకు కూడా కంపెనీకి వారు ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సమస్యపై సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బాధిత రైతులతో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహ, మడుపల్లి నాగేంద్రరావు పాల్గొన్నారు.

శ్రీ శోభనాచల & మల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానం
ఆగిరిపల్లి గ్రామం, ఏలూరు జిల్లా
దేవదాయ ధర్మాదాయశాఖ - భూమి కౌలు హక్కు వేలం ప్రకటన

ఆగిరిపల్లి గ్రామము శ్రీ శోభనాచల & మల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానం తాలూకా ఈ దిగువ ఉదహరించిన పల్లంభూమికి 3 సంవత్సరముల కాల పరిమితికి ది. 12-05-2025 నుండి 11-05-2028 వరకు లీజుకు ఇచ్చుటకు దేవదాయశాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలం నిర్వహించబడును.

వివరములు	తేదీ సమయం బహిరంగ వేలం నిర్వహించు ప్రదేశం	ధరావత్తు సొమ్ము రూ॥	కాలపరిమితి
1. RS No. 84 య. 1:72 సెంట్లు చొప్పరమెట్ల గ్రామం ఆగిరిపల్లి మండలం ఏలూరు జిల్లా	దేవస్థానం కార్యాలయం నందు ఉదయం 10-00 గం॥లకు	రూ. 3000/-	2025 - 2026టు 2027 - 2028 (12-5-25 టు 11-5-28)
2. RS No. 270/5 య. 4:77సెంట్లు పొట్టిపాడు గ్రామం ఉంగుటూరు మండలం కృష్ణా జిల్లా	పొట్టిపాడు గ్రామ సచివాలయం వద్ద మధ్యాహ్నం 2-00 గం॥లకు	రూ. 7000/-	2025 - 2026టు 2027 - 2028 (12-5-25 టు 11-5-28)

కార్యనిర్వహణాధికారి
Cell No: 9603743909

పాస్‌పోర్ట్ పోయినది

గుండుగొల్లు వెంకట లక్ష్మి, భర్త: చిన్న శ్రీను, డోర్ నెం: 1-87/2, కొమ్ముగూడెం తాడేపల్లిగూడెం రూరల్ మండలం, ప.గో.జిల్లా, ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను వైజాగ్ పాస్ పోర్ట్ ఆఫీస్ నుంచి 29-05-2018న **S1595736** నెంబర్ పాస్ పోర్ట్ తీసుకున్నాను. నేను నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ను తీసికొని ది 15-03-2025 న కొమ్ము గూడెం లోని మా ఇంటి నుంచి మా ఊరు లోని జెరాక్స్ సెంటర్ కు వెళ్తునప్పుడు నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దారిలో పడిపోయింది. దారిలో ఎంత వెతికినను ఎక్కడా నాకు నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దొరకలేదు. కాబట్టి ఎవరికైనా దొరికితే నా పై అడ్రస్‌కు ఇవ్వాల్సిందిగా కోరి ప్రార్థిస్తున్నాను.

నా సెల్ నెం: 96039 41869

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 52/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri. Mamuduri Mahankali & others ...Opponents

Opponent No.3:
Sri. Matti Rajaram Jiyyar, S/o. Kutumbacharyulu, Hindu, Male, Aged 46 Years. Line Man, 33/11 KVEPDC of AP Ltd. Kodigudem, Dwarakatirumala (M), Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 50/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri. Kandhikattu Gopinath & others ...Opponents

Opponent No.2:
Sri. Gullapudi Kamaraju, S/o. Venkata Ramana, Hindu, Male, Aged 53 Years. Ambulance Driver, District Government Hospital Eluru, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 47/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri. Kancharla Shekhar Babu & others ...Opponents

Opponent No.1:
Sri. Kancharla Shekhar Babu, S/o. K. Arjuna Rao, Hindu, Male, Aged 50 Years. LabTechnician, ESI Dispensary, Gun Bajar, Eluru, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 49/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri. Mukthipudi James Kranth & others ...Opponents

Opponent No.2:
Sri. Mukthipudi Niranjan Prakash, S/o. Devadanam, Hindu, Male, Aged 41 Years. School Asst, Z.P. High School, Papayapalem Bellamkonda (M), Guntur Dist.

Opponent No.3:
Sri. Banka Vasubabu, S/o. Rosaiah Hindu, Male, Aged 57 Years. LFL H.M. M.P.P. School, Nageswarapuram Thanda, Machavaram (M), Guntur Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

పాస్‌పోర్ట్ పోయినది

రాచమడుగు మంజు, భర్త, రవి(లేట్), డోర్ నెం: 9-58/1, పెదగరువు పాలకొల్లు రూరల్ పంచాయితీ పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా,ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను వైజాగ్ పాస్ పోర్ట్ ఆఫీస్ నుంచి 09-04-2015న **M7879043** నెంబర్, పాస్ పోర్ట్ తీసుకున్నాను. నేను నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ను తీసికొని ది 12-04-2025 న పెదగరువు లోని మా ఇంటి నుంచి మా ఊరు లోని జెరాక్స్ సెంటర్ కు వెళ్తునపుడు నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దారిలో పడిపోయింది. దారిలో ఎంత వెతికినను ఎక్కడా నాకు నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దొరకలేదు.కాబట్టి ఎవరికైనా దొరికితే నా పై అడ్రస్ కు ఇవ్వాల్సిందిగా కోరి ప్రార్థిస్తున్నాను.

నా సెల్ నెం: 63091 77069

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 46/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Smt. Daliparthi Nagamalleswari & others ...Opponents

Opponent No.3:
Sri. Murari Venkata Phani Kumar, S/o. Panduranga Rao, Hindu, Male, Aged 48 Years. Junior Associates, (CUST Support and Sales) State Bank of India, LabbiPeta, Vijayawada, N.T.R. Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 42/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Smt. Barri Nageswari & others ...Opponents

Opponent No.1:
Smt. Barri Nageswari, W/o. Satyanarayana, Hindu, Female, Aged 45 Years. House Wife, D.No: 6-268(2), Modi Kaluvapudi, Kalla Mandal, W.G. Dist.

Opponent No.4:
Sri. Barri Satyanarayana, S/o. B. Naresh, Hindu, Male, Aged 48 Years. D.No: 6-268(2), Modi Kaluvapudi, Kalla Mandal, W.G. Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 44/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru. Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Smt. Kolakula Naga Raju & others ...Opponents

Opponent No.1:
Sri. Kolakula Naga Raju, S/o. Nageswara Rao, Hindu, Male, Aged 47 Years. D.No: 2-190, Kothapeta Colony, Velagaduru, Undrajavaram (M), W.G. Dist.

Opponent No.2:
Sri. Potla Nicholas, S/o. Moses, Hindu, Male, Aged 60 Years. SGT RCM Elementary School, Bhogapuram, Bhimadole (M), Eluru Dist.

Opponent No.4:
Sri. Devadasi William Ratna Raju, S/o. D. Raja Das, Hindu, Male, Aged 59 Years. SGT S.A Elementary School, Kovvali, Denduluru (M), Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటి బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.
కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,
(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)